
1952

34



BHARANI PICTURES MADRAS 17

భరణీ వారి

ప్రేమ

Love

డైరెక్టర్ రామకృష్ణ

నటీనటులు

భానుమతి	... మోతీ	శీతారాం	... తలుపులు
నాగేశ్వరరావు	... రాజా	సూర్యకాంతం	... చిన్నీ
ముక్కామల	... పరశురాం	దొరస్వామి	సుందరరావు
శ్రీరంజని	... లత	సురభి కమలాబాయి	... ఒన్నీ
రేలంగి	... రావుజీ	కె. వి. సుబ్బారావు	... ఖడేరావు
సి. ఎస్. ఆర్	... శివస్వామి	ఎ. ఎల్. నారాయణ	... వాచ్ మన్
శివరావు	... అసిస్టెంటు	అంగముత్తు	... జగదాంబ

★

ప్లేబాక్ పాటలు :

♦ ఘంటసాల ♦ పి. నాగేశ్వరరావు ♦ బాలసరస్వతి ♦ కోమల ♦ సరోజని

—:(o):—

నిర్వాహకులు

నిర్మాత, దర్శకుడు — రామకృష్ణ

కథ	భానుమతి	ఎడిటింగ్	వి. ఎస్. నారాయణ
పాటలు, మాటలు	గోపాలరాయ శర్మ	అలంకరణ, దుస్తులు	మంగయ్య, పీతాంబరం
సంగీత దర్శకుడు :	సి.ఆర్.సుబ్బరామన్	స్టిల్సు	జె. సత్తిరాజు
ఛాయాగ్రహణ దర్శకుడు:	కమల్ ఘోష్	ప్రాసెసింగ్ చీఫ్	యస్. సి సేన్‌గుప్త
శబ్దగ్రహణ దర్శకుడు	ఎ. కృష్ణన్	ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	సి.వెంకటరత్నం
రికార్డింగ్	డి. మోహనసుందరం, టి. ఎన్. కృష్ణన్	సెట్టింగులు	కుప్పుస్వామి
కళాదర్శకుడు	కె. నాగేశ్వరరావు	బ్యాగ్రౌండ్ పెయింటింగులు	ముత్తు, మూర్తి
నృత్య దర్శకుడు	పసుమర్తి కృష్ణమూర్తి		

★

స్టూడియో : వాహిని

★

నిర్మాతలు : భరణి పిక్చర్సు, మదరాసు - 17

ప్రేమ
కథాసంగ్రహం



కొండవాటున పెరిగిన ప్రేమలతి మోతీ, ప్రకృతి స్వేచ్ఛావాయువు లాలించిన ఆమె అమాయక హృదయం నిష్కల్మష ప్రేమకు సన్నిధానమైనది.

జీవితం ఒక పరీక్ష—ముఖ్యంగా మోతీలాంటి అమాయకులకు. ఈమె విషయంలో యీ పరీక్ష రాజా అనే పట్నవాసి రూపంలో సాక్షాత్కరించింది.

రాజా చదువు పూర్తిచేసి మేనమామ సుందరరావు యింట్లో ఉంటున్నాడు. సుందరరావుకు పదవి, పట్టం, హోదా, ఐశ్వర్యం, సంప్రదాయాలు అంటే బహు పట్టుదల. సుందరరావు కుమార్తె నవనాగరికురాలు లత రాజాను గాఢంగా ప్రేమించింది. కాని కలవారి అహంకారాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్న రాజా ఆమె ప్రేమను మన్నించలేక, మన్నించలేనని నిక్కచ్చిగ చెప్పలేక బాధపడుతుంటాడు.

లత పుట్టినరోజు పండుగనాడు అమితోత్సాహంతో అతిగా నవ్వి గుండె చేత్తో పట్టుకోవలసిన స్థితికి వస్తాడు సుందరరావు. డాక్టరు సలహాపై కొండప్రదేశానికి రాజాను తోడుతీసుకొని విశ్రాంతికొరకు వెళ్తాడు.

కొండమీద బంగళాలో మకాం చేసిననాటిక కోడిగ్రుడ్లు అమ్మకోవడం మోతీ యింట్లో సంప్రదాయం. ఒకనాడు రాజా పక్షులను వేటాడుతున్న సమయంలో తమాషాగా మోతీతో పరిచయం, ప్రథమ సందర్శనంలోనే ప్రేమ తొలకరించడం జరుగుతుంది. కాని మోతీ స్నేహితురాలు చిల్లీ హెచ్చరిస్తూనే ఉంటుంది "బస్తీవాళ్ళంతా దగా కోర్లు"ని.

ఇంతలో పల్లెలో పండుగ. రాజా చూడ్డానికి వెళ్తాడు. రాజాను చూచి మరంతో చక్కగా నాట్యం చేస్తుంది మోతీ. ఈ సంతోషం



లోనే విషాదానికి నాందికూడా. పరశురాం అనే ఒక కొండెతుంటరి మోతీని చూచి ఆమె నెలాగైనా చేపట్టవలెనని నిశ్చయించుకొంటాడు.

మోతీ, రాజాలు ప్రేమబాసలలో ప్రపంచాన్ని మరచిపోయి ఆనందిస్తుంటారు. ఒకరాత్రి సుందరరావుకు జబ్బు ఎక్కువై పట్నానికి ప్రయాణం కడతాడు. ప్రయాణవిషయం చెప్పటానికికూడా వీల్లేక రాజా మేనమామతో వెళ్ళిపోతాడు. రాజా వెళ్ళాడనగానే మోతీ కేవో సందేహాలు — వీటికితోడు చిమ్మీ నిష్ఠూరాలు — కన్నీటితోనే మోతీ తనబాధను వెలువరిస్తుంది. పట్నానికి వెళ్ళిన రాజాకూడా బలవంతంగా నాలుగురోజులు గడిపి. తిరిగి పల్లెకు వస్తాడు. ఎడబాటు అనంతరం సమాగమం యింకెంతో హాయిగా వుంటుంది మోతీ రాజాలకు.

ఇంటికిరాగానే మోతీ కలలన్నీ నేలపాలు. పరశురాంకు మోతీనియ్యటానికి ఆమెతండ్రి ఖండేరావు నిశ్చయంచేశాడు. తల్లి జన్నీ ప్రోద్బలంపై పరశురాంతో బేరమాడి మూడువేలరూపాయలు కన్యాశుల్కంగా ఏర్పాటుచేశాడు. మోతీ ఎంత మొత్తుకున్నా తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. పెళ్ళిఖర్చు పరశురాం నెత్తిన రుద్దాలని, పెళ్ళి పరశురాం ఊళ్లో జరగవచ్చునన్నాడు ఖండేరావు. మోతీని బలవంతంగా తీసుకెళ్ళారు పెళ్లికి.

ఈసంగతి చిమ్మీద్వారా తెలిసి రాజా నీరై పోతాడు. మోతీకి వివాహమైందని భావించి పరితపిస్తాడు. "కులం" వాడితో పెండ్లి కూడదనడానికి తనెవరు?

పరశురాం డబ్బియ్యకపోగా అత్తమామలకు బడితెపూజ సన్మానం జరుపుతాడు. ఆమె సమయంచూచి తప్పించుకొని పట్నానికి తన రాజా కొరకు పరుగెత్తుతుంది.

పట్నంలో రాజా అన్యమనస్కుడై ఉంటాడు. ఒకవైపు లత ప్రేమకలాపం,—యింకొకవైపు పెండ్లి అంటూ మేనమామ ప్రోద్బలం. ఏమి చేయాలో తోచక రాజా మౌనం వహిస్తాడు.



త్రోవలో కష్టాలుపడి పట్నం చేరుకొని రాజా యింటిదాకా వస్తుంది మోతీ. అదేసమయానికి లత రాజా కారులో వెళ్తుంటారు. చూసి నిర్ఘాంతపోతుంది. వాళ్లిద్దరకి వివాహమైనట్లు ఊహించి పిచ్చిదానివలె బజార్లవెంట పరుగెత్తి కారు ప్రమాదానికి గురి అవుతుంది. శివస్వామి అనే బిచ్చగాడు ఆమెను తీసుకువెళ్ళి ఆశ్రయమిస్తాడు. శివస్వామి తల్లిలేని పసిపిల్లలతో బిచ్చమెత్తుకొచ్చి తనకు పెట్టడం చూసి మోతీ చిన్నబుచ్చుకొని తనుకూడా శివస్వామితో బిచ్చానికి బయలు దేరుతుంది.

ఒక డ్రామాహాలు ఎదుట మోతీ పాడుతుంటే పిల్లలు బిచ్చమెత్తుతుంటారు. ఈమె పాట విని ఆ డ్రామా కంపెనీ డైరెక్టరు రావుజీ, అసిస్టెంటుతో సహా మంత్రముగ్ధుడిలాగా వస్తాడు. ఈలోగా పట్నంచేరిన పరశురాం మోతీని పట్టుకుంటాడు. అడ్డమొచ్చిన శివస్వామికి కాలిమీద బలమైన గాయం ఏర్పడుతుంది. ఇంతలో రావుజీవచ్చి పరశురాంను పోలీసులకు అప్పగిస్తాడు. తన డ్రామాకంపెనీలో చేరవలసినదిగ మోతీని అడుగుతూ ఆమెకేలోటూ రాకుండా చూస్తానంటాడు రావుజీ. బ్రతుకుమీద నే రోతపుట్టిన మోతీ నిరాకరిస్తుంది. కాని శివస్వామి మంచాన పడి ఉండడం, పిల్లల దినస్థితి చూచి మోతీ సరేనంటుంది. శకుంతల వేషానికి తరఫీదు చేస్తాడు.

నాటకప్రదర్శనానికి లత, రాజా వస్తారు. రాజా మోతీ పరస్పరం చూచుకోవడం, రాజా "మోతీ" అని కేక వేయడం, మోతీ రంగంపైన మూర్ఛపోవడం కనురెప్పపాటులో జరుగుతవి.

అక్కడే మోతీని చూడడానికి ప్రయత్నించి విఫలుడై రాజా శివస్వామి యింటికి వెళ్తాడు. ప్రేయసీప్రియులు తమ గాథలను చెప్పుకొని చివరకు విధిని జయించినట్లు మురిసిపోతారు.

మోతీ రాజాలను ఎలా విడదీయడమా అని తలలుపట్టి కూచుంటారు లత, సుందరరావులు. రాజా వస్తాడు. మాట్లాడడం పోట్లాడడంలో



పరిణమిస్తుంది. రాజా వూళ్ళోలేక వెళ్ళగా తండ్రి కూతుళ్లు మోతీని వంచించి వూరు తరిమేయడానికి పన్నాగం పన్నుతారు. మోతీదగ్గర లత నాటకమాడుతుంది. రాజాను తనెంతో ప్రేమించాననీ, రాజా కూడా తన నెంతో ప్రేమించాడనీ, వివాహం కూడా నిశ్చయమైందనీ, మోతీయే నడుమవచ్చి తనప్రేమను, జీవితాన్ని నాశనం చేసిందనీ వాపోతుంది. అమాయకురాలైన మోతీ నమ్ముతుంది. ఆమెది పవిత్రప్రేమ. త్యాగమే దాని పరమావధి. తనప్రేమను లత సుఖంకోసం త్యాగంచేస్తుంది మోతీ. రాజాను యిక చూడనని మాట యిస్తుంది. ఈ గొడవేమీ తెలియని రాజా మోతీకి బహుమతులు తీసుకొని శివస్వామి యింటికిరాగా ఆమె నిరాకరిస్తుంది. అర్ధరాత్రి యిల్లు చేరుకుంటాడు రాజా.

లత ఉత్సాహంగా మోతీ త్యాగాన్ని ప్రశంసిస్తుంది. తండ్రీ కూతుళ్ళను తూలనాడి రాజా పరుగెత్తివెళ్తాడు. కాని అప్పటికే మోతీ శివస్వామి యిల్లువదలి వెళ్ళిపోయింది. జైలునుండి విడుదలైన పరశురాం కూడా వచ్చి మోతీ పల్లెకు వెళ్ళిందని తెలుసుకుంటాడు. మూడు వేలరూపాయిలు అతని కిమ్మన్నదని చెప్పి శివస్వామి పరశురాంకు యిస్తాడు. ఆడదాని మనసును ఆకర్షించేందుకు జయిలులో ఉపదేశం పొందాడు పరశురాం. పల్లెకు ప్రయాణమైనాడు.

మోతీగతి ఏమవుతుంది?

రాజా లతను వివాహం చేసుకుంటాడా?

పగబూనిన పరశురాం ఏం జేస్తాడు?

[సమాధానాలు వెండితెరపైనే]

—: శుభం :—



1. గొల్లభామ - రావుజీ – అసిస్టెంటు.

గొల్ల: ముంతపెరుగోయ్ బాబు ముంత
పెరుగండీ
కమ్మకమ్మని పెరుగు మామంచి
పెరుగు బాబూ ॥
కత్తియేసినగాని చెపరనీ పెరుగండీ ॥
చూడండిబాబు గడ్డపెరుగండి ॥

రావుజీ: ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్
హౌఐ వండర్ వాట్‌యువార్
ఫస్టుక్లాసులో బెస్టూ నీవులే
లెఫ్టు రైట్ టర్నుబౌట్ శాల్యూట్ రా ॥

గొల్ల! శివ దీక్షా పరురాలనురా - నే ॥

రావుజీ: ప్రేమసుమా బల్ హుషార్
లేదే కంట్రోల్ రేషనింగ్
నీవే జూలియట్ నేనే రోమియొ
రొమాన్సు గిమాన్సు చెమ్కి ఛాన్సు - రా ॥

గొల్ల: మధురా నగరిలో చల్లనమ్మబోదూ
దారివిడుము....కృష్ణా ॥

అసిస్టెంటు: భీకరమగు నా ప్రతాపంబునకు
భీతిలేక యిటు ప్రేలెదవా
భీరుడా! క్రూరుడా! చోరుడా! పారుడా!
ఔరా! దుర్మతీ! నా సతిమణి నిటులన్ దుర్బుద్ధీ చెరగొనన్
ఖండఖండములుగ తుండెతుండెములుగ
పిండపిండములుగ చెండేస్తాన్
నరికేస్తాన్ - మింగేస్తాన్ ఖబరస్తాన్ - ఫాతేస్తాన్ ॥



2. లంబాడీ పిల్లలు :

ఆగవోయీ మారాజా పిలచీనానోయి
నిన్నె వలచీనానోయి నిన్నె
పిలచీ నానోయివలచినానోయి ॥సిరిసిరిమువ్వ॥

ఓ . . . . .

చిన్నారి వన్నె కాడ సొగసైనవాడ
ఎన్నాళ్లోయి యింకా ఎన్నాళ్లోయి
ఇదేలాసామి మనసాయె నీపైన ॥సిరిసిరి॥
అనాడు అకాడ నన్నే మొనగాడ
పిలిచావే కన్నుగీటి నమ్మించినావే
ఎంతో నమ్మించావే వరాలరాజ
జాగేలరావోయి ॥సిరిసిరి॥

మోతీ : ఓ.............
ఎవ్వాడె అరాజు ఎందున్నవాడే
పిలచీనాడా ఏమే వలచీనాడా
చాల్లేపగలు పోదామిక
పోదామా ॥గడసరిమువ్వ॥

3. లంబాడీ నృత్యం :
తళతళ తళుక్ తళతళ తళుక్
తళుకుల మితారి ప్రపంచకం
కిల కిల కిల కిల కిల కిల
కిల కిల నవ్వింది పసందుగా।
జిలిజిలి జాబిల్లీ వలపుల వయ్యారీ
దిగొచ్చె నేటి రేయి
జిగేలు మన్నదోయి
అదేను పండువెన్నెల॥



4. మోతి :

ఓహొ రాజా రావో రాజా!
అందాల చందాల రాజ! నాదే రాజ
హాయిగా తీయగా పాడనా
అనురాగాన మదిపొంగెనే
అనుకోనంత ఆనందమే ॥

అందాల చందమామయే వలపుల రాజే
లల్లిలల ఆ లల్లిలల వెన్నెలలీలా
ఒలికే కులికే ప్రేమ మనసునా ॥

నిలువంత ఝల్లుమన్నదే కలవరపాటె
లల్లిలల ఆ లల్లిలల ప్రేమ యిదేనా
చిరునవ్వులు చిందేనే - మనసునా ॥

5. మోతి :

పెళ్లియంట మా పెళ్లియంట
ఈ రాజారాణీ పెళ్లే పెళ్లి
పెత్తనమ్ము మా పెళ్లిలోన
హృదయము జేసెనోయీ ॥

విశేష మీ కళ్యాణం విచిత్ర మీ వైభోగం
విశేష మీ ఇంపూసొంపూ విచిత్ర మీ పెళ్లితీరు
మర్మము లేని మంత్రము ప్రేమా ॥

అంబరమంతా సంబరమంటా పెళ్లీ పెళ్లీ
కోయిలపాటే పెండ్లికి బాజా-ఫలియించె పూజా
మండప మౌనంటా వసంతం వేడుకమీరా
మరి కన్నార శోభా? విన్నార వింతా? ॥



సార్థకమాయే నిర్మల ప్రేమా పెళ్లీ పెళ్లీ
పండుగ జేసి వెన్నెలరేయిా పన్నీరు చల్లే
అందము చేకూరే తరించే జీవితమంతా
మరి కన్నార శోభా ? విన్నార వింతా ? ॥

6. రావుజీ - అసిస్టెంటు - మహిళలు :

మహిళల రాజ్యము మంచి మంచి రాజ్యము
బోలోజి బోలియే జై జై జై ॥

మ : మగవాళ్ళ జులుమునకు దాసోహ మనబోము
మాదోవ మాదే మీదోవ మీదే

రా : ఎవరికి వారే యమునాతీరే
భజగోవిందం మూఢమతే

మ : అధికార వాంఛతో ఆడవాళ్ళ నణచేసి
వ్రాసిపెట్టిరమ్మ పురాణాలు
నమ్మబోకు చెల్లి మగవాళ్లు తల్లీ
చేస్తారు గారడీ వేస్తారు బురిడీ

రా : ఎవరికి వారే యమునాతీరే
భజగోవిందం మూఢమతే

మ : అందితే జుట్టూ లేకుంటె కాళ్లు
ఇంతేను మగవాళ్ళ వరస
అ—అంతేను మగవాళ్ళ వరస
అంతా సమానమే అంతా సమానమే
లేకుంటే హానీ లోకమె ఖూనీ



7. రాజా :

రోజు రోజుకు మరింత మోజు
ప్రేమ డింగ్ డాంగ్ బెల్
ప్రియురాలు నైటింగేల్
ప్రేయసి పలుకే ప్రతిధ్వనించు
చిరునవ్వే కనుపించుగా

చిరుగాలితో పందెం వేసీ ప్రియురాలీ వేరీ
ప్రియా! బందర్‌పూల్ నేనే
ఇక నిన్విడిచి ఎటూపోనే పోలేనే నీతోనే ఉంటా
ఒరులేమనుకుంటే ఏమీ
ఇదే నమ్మకమంటా ॥

మోతీ : రోజుకురోజు నిరాశయేనా ?
ఏమి యీ వింత ? ఈ లోకమే యింత ! ॥
నిబ్బరమంతా నీరై పోయే యీనాటితో
దిగులాయె నేదో నామదిలో
మనసిచ్చి భంగపడుటే నా ఖర్మమా ॥

8. మోతీ - రాజా :

దివ్యప్రేమకు సాటియౌనె స్వర్గమైయైనా
వెన్నెల మెచ్చి యిచ్చే దీవెనా ॥

రాజా : వినిపించును వేయి ప్రేమ గీతాలీరేయీ

మోతీ : మనసే లయగా పాడవోయీ ॥

రాజా : మాయామర్మములేని సీమా సెలయేరే ప్రేమా
ఇదే శాశ్వతమే.ఈ సుఖమే
చిరుమబ్బుల లీలా ఐక్యమౌతా మీవేళా
స్వరరాగములై విహరింతామే



మోతి :

నిన్నే నమ్మిసదాననోయీ నీ రాణినోయీ
ఇదో నీవశమే - నామనసే
కనుమూసితినే నీ చూతునోయీ నిరూపే
కలలే నిజమాయే—బ్రతుకే హాయీ ॥

9. రాజా -

నా ప్రేమనావ యీరీతిగా
నడియేటి పాలైపోయెనే ॥

దరి చక్కగా కన్పడుసంతలో
చుక్కాని అన్యాయమాయే ॥

విధి దయమాలి పిడుగువిధాన
కూలదోసి వేసెనే
నిముసములో నా ఊహలన్నీ
నేల పాలైపోయెనే ॥

నీ చిరునవ్వే కరువైపోయి
బ్రతుకు చీకటి చేసెనే
వలపులేని హృదయసీమా
బీడువారి పోయెనే ॥

10. మోతి :

ప్రియునిబాసి బ్రతుకే భారమైపోయెనేమో
ప్రేమసుమమే వాడిపోయి రాలేనేమో ॥ప్రి॥

మదిలోని ఊహాసీమా తుదకీ రీతి మారెనే
విధి వేసెనే చెరసాలి ఏమో నానేరము ॥ప్రి॥

కనిపించునా నారాజా విడిపించేనా యీచెరా
వినిపించునా పిలుపైనా ఏమో రాడేమో ॥ప్రి॥



11 శివస్వామి :

ప్రపంచమంతా ఘుమాటా
ఏనాటికదేమాట
ఈ రోజులలో వంచనకేకదా గిరాకీ ॥

గతించె పాపభీతి అడుగంటి పోయెనీతి
కానంత విలువలేదుగదా సత్యములోనా
ఖట్రాజులకే రోజుకదా—అరేబికారి

మంచి చేయబోతే మర్యాదేపోయే
నియమాలు పెట్టుకుంటే బేజారాయే
ఇదియే లోకగతి కలికాలానా
తల్లక్రిందు లాయెగదా ఈ బ్రతుకంతా అరేదివానా ॥ప్ర॥

ప్రేమ చెదరు ఒకవంక - పెండ్లిజరుగు ఒకవంక
ఒకరి ఏడ్పులోనా - ఒకరి గానాబజానా
ఎటుజూచినను నాటకమేకదా జగానా
ఎటుపోయినను బూటకమే ఇదే తమాషా ॥

12. మోతీ – పిల్లలు :

ఈ లోకమంతా నీ లీలదేవా
నీ న్యాయమింతేనా ?
పేదపైనా దయలేనేలేదే
గమనించనేలేవా ?

మోతీ : మురిపించునేడు విసిగించురేపు
మనసేగా మనుజుల విరోధి
నిముసమే యుగముగా పరిణమించిన గూడ
బ్రతికియుండుటేనా నరునిబ్రాత
తెలియనేలేదే ! ఈ మాయయేమో ॥



13. మోతీ :

తెలిసె నీనాడు సంఘ నిజరూపమే
తేనెబూసిన కత్తి మోసపోతిని నేను
నీతిలేని లోకమా వలపే మహాపరాధమా
మగవారి మాటలు నమ్ముటే చేయరాని
దోసమా

కల్లలాడి తీయగా అరచేతిలోన స్వర్గమే
కల్పించి మాయచేతువా
హృదయాన ఆశరేపి లాలించి పెంచి హాయిగా
ఫలియించువేళ మూలమే పెకలించుటేమి న్యాయమో
ప్రేమ నీటిమూటయా భరింపరాని బాధగా
బలిగొన్నదేమి నామదీ ॥

14. మోతీ :

హాయీ ! జీవితమే హాయిలే
జగమే ప్రేమసీమైతోచే మనసే తీరెలే॥

కష్టాలే సుఖమాయె - బ్రతుకే ధన్యమాయె
మది మహానందమాయే
అతనందాలరాజా-వలపుల రాణినే
వినుమా పెండ్లిసుమా రేపే ॥

రావాలి మీరంతా నాచుట్టాలు మీరే
పెళ్ళికి పెద్దలు మీరే !
నా బంగారు పాప ! కిలకిల నవ్వవే
ఆశీర్వాదమదే మాకు ! ॥



ఇస్తానే కానుకలు రకరకాల వెన్నెన్నో
చక్కని బొమ్మలెన్నో
ఊరేగింపులోనా మేజువాణిలోనా
మీరే ఆడాలి పాపా ।

15 లత :

ఓహో ! ఇదిగదా ! బ్యూటీ యిదిగదా !
కలలు నిజములై పోయెగదా !
విసిరితి గడసరిపాచికా
క్షణమున తీరేకోరికా
మురిపెముగదా నా హృదయమునా
విరిసే వెన్నెలగాదా ॥
విజయమే ఘనతగా
సుఖమవేగదా జగానా
పోలికలేద గానా–హృదయములో
చిగురువేసే ఒక జిలిబిలి తలపులతీగె ॥
మహిళకు సాధ్యముకానిదీ
జగమున లేనేలేదుగా
అబలలనుటా - తగనిమాట
సబలే సరియగుమాట ॥

నిర్వాహకులు

నిర్మాత, దర్శకుడు	రామకృష్ణ
కథ	భానుమతి
పాటలు, మాటలు	గోపాలరాయ శర్మ
సంగీత దర్శకుడు	సి. ఆర్. సుబ్బరామన్
ఛాయాగ్రహణ దర్శకుడు	కమల్ ఘోష్
శబ్దగ్రహణ దర్శకుడు	ఎ. కృష్ణన్
రికార్డింగ్	డి. మోహనసుందరం, టి. ఎన్. కృష్ణన్
కళాదర్శకుడు	కె. నాగేశ్వరరావు
నృత్య దర్శకుడు	పసుమర్తి కృష్ణమూర్తి
ఎడిటింగ్	వి. ఎస్. నారాయణ
అలంకరణ, దుస్తులు	మంగయ్య, పీతాంబరం
స్టిల్సు	జె. సత్తిరాజు
ప్రాసెసింగ్ ఛీఫ్	యన్. సి. సేన్‌గుప్త
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	సి. వెంకటరత్నం
సెట్టింగులు	కుప్పుస్వామి
బ్యాగ్రౌండ్ పెయింటింగులు	ముత్తు, మూర్తి

★

స్టూడియో : **వాహిని**

★

నిర్మాతలు : **భరణీ పిక్చర్సు : మదరాసు-17**

Printed at the B. N. K. Press, Ltd. Madras-1